



# కాంగ్రెస్ డకౌట్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర ఓటమి
- అధికార పార్టీని నమ్మని విద్యావంతులు, టీచర్లు
- సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన జాతీయ పార్టీ
- సీఎం రేవంత్ ప్రచారం చేసినా ఫలితం శూన్యం
- సొంత ఇలాకాలో పీసీసీ చీఫ్ మహేశ్‌కు పరాభవం
- వైఫల్యాల సర్కారుకు ఓటుతో బుద్ధి చెప్పిన మేధావులు

నిజామాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి దెబ్బ తగిలింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర ఓటమిని మూటగట్టుకున్నది. వైఫల్యాల సర్కారుకు అటు ఉపాధ్యాయులు, ఇటు పట్టభద్రులు కర్రుకాల్చి వాత పెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రంగంలోకి దిగినా పార్టీ ఓడిపోయింది. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత ఇలాకలో జరిగిన తొలి ఎన్నికల్లో ఆయనకూ పరాభవమే మిగిలింది. ఏడాది పాలనలోనే తీవ్ర వ్యతిరేకత కూడగట్టుకున్న హస్తం పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటమి ఆ పార్టీలో అసమ్మతిని రేపుతున్నది. 42 అసెంబ్లీ సెగ్మెంట్లలోకి వచ్చే ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో.. ఇన్‌చార్జీలతో కలుపుకుని ఏడుగురు మంత్రులు, 23 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడంతో పాటు పీసీసీ చీఫ్ సొంత జిల్లా కూడా ఈ నియోజకవర్గంలోనే ఉన్నప్పటికీ అధికార పార్టీ ఓటమి నుంచి తప్పించుకోలేక పోయింది. ఆధిపత్య పోరుతో చతికిలపడిన కాంగ్రెస్‌లో ఇప్పుడు అసంతృప్తి రాజుకుంటున్నది.

### రేవంత్ మాటలు నమ్మని ఓటర్లు..

నిజామాబాద్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఓటర్లు పట్టించుకోలేదు. రైతు రుణమాఫీ అమలైతేనే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రైతు భరోసా వస్తేనే ఓటెయ్యాలని సూచించారు. వాస్తవానికి రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో రైతు కుటుంబాలకు ప్రయోజనం దక్కింది స్వల్పమే. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో సగానికన్నా ఎక్కువ మందికి రుణమాఫీ, పెట్టుబడి సాయమే అందలేదు. ముఖ్యమంత్రి చెప్పినట్లే పథకాలను అనుభవించని అనేక కుటుంబాల్లోని పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మట్టి కరిపించారు. సీఎం చెప్పినట్లే ఓటుతో తమ అసంతృప్తిని వెళ్లగక్కి సరైన రీతిలో గుణపాఠం చెప్పారని ఉమ్మడి జిల్లాలో చర్చించుకుంటున్నారు. పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ సొంత ఇలాకాలో ఆశించిన స్థాయిలో ఓట్లు రాకపోవడంతో ఆ పార్టీ వర్గాల్లోనూ ఆసక్తికర చర్చ జరుగుతున్నది.

### ఉపాధ్యాయుల్లోనూ అసంతృప్తి..

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. పట్టభద్రులుగా, ఉపాధ్యాయులుగా రెండు ఓట్లు వేసిన టీచర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసినట్లు నిఘా వర్గాలు సైతం గుర్తించాయి. టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ పోటీ చేయకున్నప్పటికీ పరోక్షంగా వంగా మహేందర్‌రెడ్డికి మద్దతిచ్చినట్లు ప్రచారం జరిగింది. కాంగ్రెస్ సానుభూతిపరుడిగా చెప్పుకున్న మహేందర్‌రెడ్డికి ఉపాధ్యాయులు ఓటేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉపాధ్యాయ లోకంలో గూడు కట్టుకున్న అసంతృప్తి ఎమ్మెల్సీ ఎన్నికలతో ఒక్కసారిగా భగ్గుమన్నది. అధికారంలోకి రాక ముందు మాయమాటలు చెప్పిన రేవంత్ ఇప్పుడు తమ సమస్యలను పట్టించుకోకపోవడంపై టీచర్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. 15 నెలల కాలంలో డీఏలు మంజూరు చేయకపోవడంతో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు పీఆర్‌సీ అమలు అటకెక్కింది. అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాల పెంపుతో పాటు అనేక సమస్యలను పరిష్కరిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్‌రెడ్డి మాటిచ్చాడు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హామీలు అమలు చేయకపోవడంతో టీచర్లు తగిన రీతిలో బుద్ధి చెప్పారు.

### కాంగ్రెస్‌కు పట్టభద్రుల దెబ్బ..

15 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్కటంటే ఒక్క పథకమూ సరిగా అమలు కాలేదు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని ఘనంగా ప్రకటన చేశారు. 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నిలదీతలతో ఆగస్టు 15లోగా అందరికీ రుణమాఫీ అని ప్రకటించారు. మార్చి వచ్చినప్పటికీ సగం మందికి కూడా మాఫీ చేయలేదు. ఉమ్మడి జిల్లాలో ఇంకా సుమారు 1.70 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇక పెట్టుబడి సాయం సైతం ఇంత వరకూ సరైన రీతిలో అమలు కాలేదు. రేవంత్‌రెడ్డి గద్దెనెక్కాక మూడు పంట సీజన్‌లు గడిచి పోయాయి. ఈ యాసంగి సీజన్‌లో పెట్టుబడి సాయం అందిస్తామంటూ సీఎం సహా మంత్రులు ప్రకటనలు చేశారు. సంక్రాంతి అన్నారు.. జనవరి నెలాఖరుకు అని మరోసారి చెప్పారు. మార్చి మొదటి వారం వచ్చినా ఇంకా వేయలేదు. మూడెకరాల్లోపు భూమి ఉన్న వారికి రైతు భరోసా ఇచ్చామని ప్రభుత్వం చెబుతున్నా కొంత మందికి మాత్రమే వచ్చింది. ఏటా ఎకరానికి రూ.15వేలు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ రూ.12వేలకే పరిమితం చేయడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. దీంతో రైతు కుటుంబాల్లోని పట్టభద్రులు కాంగ్రెస్‌కు ఓటు వేయలేదు.

# ఎండుతున్న పంటలకు అందిన 'సాగర్' నీరు


నిజాంసాగర్ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈ శృతి

- తొలగిన సాగునీటి ఇబ్బందులు
- ఆనందంలో రైతులు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

బోధన్ రూరల్, మార్చి 6: నిజాంసాగర్ కాలువ చివరి ఆయకట్టుకు నీరందక పొట్ట దశలో ఉన్న వరి పంటలు ఎండిపోతుండడం రైతులను కలచివేస్తున్నది. సాలూర మండలంలోని నిజాంసాగర్ కెనాల్ డీ -28 కింద సాగవుతున్న పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఓ రైతు బుధవారం ఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. సాలూర మండలం కొప్పర్తి క్యాంప్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గురునాథం.. నిజాంసాగర్‌లో పుష్కలంగా నీళ్లుండడంతో పంటకు ఢోకా ఉండదని భావించి జాడిజమాల్‌పూర్ శివారులో ఉన్న ఆరున్నర ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వరి వేశాడు. తీరా పంట పొట్ట దశకు వచ్చే సరికి రెండు బోర్లు ఎత్తిపోవడం, మరోవైపు అధికారుల నిర్లక్ష్యంతో నిజాంసాగర్ చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. బోధన్, సాలూర మండలాల్లో నిజాంసాగర్ డి-28/15 కెనాల్ పరిధిలోని ఆయకట్టుకు నీళ్లందక పొలాలు ఎండిపోతున్నాయి. అప్పు చేసి సాగుచేస్తే చేతికందే దశలో పంట ఎండిపోవడంతో గురునాథం తీవ్ర మనస్తాపానికి గురై బుధవారం పురుగుల మందు డబ్బా తీసుకుని వెళ్తుండడాన్ని గమనించిన తోటి రైతులు డబ్బా లాగేశారు. రూ.లక్షలు అప్పు చేసి ఆరున్నర ఎకరాల్లో వరి వేస్తే, చేతికొచ్చే సమయంలో నీళ్లు అందక ఎండిపోతున్నదని గురునాథం కుమారుడు కృష్ణప్రసాద్ తెలిపాడు. ఈ నేపథ్యంలో రైతుల సాగునీటి ఇబ్బందులపై నమస్తే తెలంగాణ దినపత్రికలో 'పంట ఎండే...గుండె చెదిరే', 'పంట ఎండిపోతున్నదనే బాధతో రైతు ఆత్మహత్యాయత్నం' శీర్షికన గురువారం కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన ఇరిగేషన్ ఏఈ శృతితోపాటు అధికారులు, సిబ్బంది నిజాంసాగర్ కెనాల్‌కు చేరుకొని పరిశీలించారు. సాలూర మండలంలోని జాడిజామల్‌పూర్, బోధన్ మండలంలోని రాంపూర్ శివారులోని చివరి ఆయకట్టుకు వరకు నీళ్లు అందేలా చర్యలు తీసుకున్నారు. ఎండుతున్న పంటలకు నీళ్లు పారుతుండడంతో రైతులు అనందం వ్యక్తం చేశారు. నమస్తే తెలంగాణ పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.



తమకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, మున్సిపల్ కమిషనర్లకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని నిరసిస్తూ మున్సిపల్ కార్మికులు కామారెడ్డి కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఇప్పటివరకూ ఆరుగురు మున్సిపల్ కమిషనర్లు మారారని, ఎవరూ తమ బాధలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి తమకు జీతాలు ఇప్పించాలని, లేకపోతే సమ్మె చేపడతామని హెచ్చరించారు.

– కామారెడ్డి, మార్చి 6

# ఇందూరులో 'రియల్' జోరు

- శరవేగంగా నగరాభివృద్ధి
- మెట్రో సిటీని తలదన్నేలా భవన నిర్మాణాలు
- రోజురోజుకూ విస్తరిస్తున్న స్థిరాస్తి రంగం
- ఈ నెల 8,9వ తేదీల్లో 'నమస్తే' ప్రాపర్టీ షో
- ఒకే వేదికపైకి రియల్ ఎస్టేట్ సంస్థలు



ఖలీల్‌వాడి, మార్చి 6: ఇందూరు నగరం రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్నది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్నది. స్థిరాస్తి రంగంలో దూసుకుపోతున్నది. వెంచర్లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఆధునాతన భవంతులతో ఇందూరు మెట్రో సిటీని తలపిస్తున్నది. ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన రవాణా వ్యవస్థతోపాటు పర్యాటక, వాణిజ్య రంగాల్లో రాణిస్తున్నది. మెరుగైన జీవన ప్రమాణాలు ఉన్న నగరంగా ప్రసిద్ధిగాంచడంతో ఇక్కడ నివసించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో రియల్ వ్యాపారానికి డిమాండ్ ఏర్పడింది. నగరశివారుతోపాటు నుడా పరిధిలోని గ్రామాల్లోనూ పెద్ద సంఖ్యలో వెంచర్లు వెలుస్తున్నాయి. ఇక్కడున్న డిమాండ్‌ను చూసి నిజామాబాద్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన పలు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు సైతం వెంచర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకురావడం గమనార్హం. జీవన శైలిలో మార్పు కోసం కొత్త వెంచర్లు, విల్లాలు, అపార్టుమెంట్లతోపాటు అత్యాధునిక సదుపాయాలను ప్రజలు కోరుకుంటున్నారు.

### రేపటి నుంచే 'నమస్తే' ప్రాపర్టీ షో

జీవనప్రమాణాల్లో మెరుగైన స్థానం సంపాదించుకున్న ఇందూరు నగరంలో ఫ్లాట్, ఇల్లు, అపార్ట్‌మెంట్, ప్లాట్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న ప్రజలకు నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నది. ఈ నెల 8,9వ తేదీల్లో హైదరాబాద్ రోడ్‌లో ఉన్న వేణుమాల్ (హోటల్ నిఖిల్‌సాయి)లో ఈ ప్రాపర్టీ షోను నిర్వహించనున్నది. సొంతింటి కల సాకారం చేసుకునేందుకు రియల్ ఎస్టేట్ సంస్థల చుట్టూ తిరగకుండా ఒకే వేదిక పైకి ప్రముఖ సంస్థలను తీసుకువస్తున్నది. రుణ సౌకర్యం సైతం కల్పించేందుకు బ్యాంకు స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నది. ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నది.

### ఒకే వేదికపై ప్రముఖ కంపెనీలు

మెయిన్ స్పాన్సర్ వాసవి గ్రూప్స్, కో –స్పాన్సర్ శ్రీ వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్స్(ఎస్‌వీసీ), మకుట బిల్డర్స్ (క్రౌన్ ఆఫ్ ఎక్స్‌లెన్స్), అసోసియేషన్ విత్ : శ్రీ అశోకా బిల్డర్స్ అండ్ డెవలపర్స్, ఐశ్వర్యం హోమ్స్, రాయల్ ఓక్ నిజామాబాద్, బాలాజీ డివైన్, ఏపీడీ డెవలపర్స్, శ్రీ గోవిందసాయి బిల్డర్స్ అండ్ డెవలపర్స్, శ్రీ ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, అంకురమ్, భూమి స్పేస్, సన్‌యుగ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ నార్త్ క్రెస్ట్, మయూర సూపర్ లివింగ్, ఆదూరి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌తోపాటు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కపిల్ ప్రాపర్టీస్, టీఎంఆర్ గ్రూప్, అక్షయ ఎంటర్ ప్రైజెస్ స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు.




# మొరం తవ్వకాలపై ఆందోళన

- రాత్రివేళ టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు
- నీల గ్రామశివారులో టెంట్ వేసుకొని ధర్నా
- వాహనాలను సీజ్ చేసిన అధికారులు



నీలా శివారులో ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఈఈ బలరాం, ఎస్సై సాయన్న, ఇతర అధికారులు

రెంజల్(నవీపేట),6: గ్రామంలో కొంతకాలంగా సాగుతున్న మొరం అక్రమ తవ్వకాలను అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ రెంజల్ మండలం నీలా శివారులో బోయి కులస్తులతో కలిసి గ్రామస్తులు గురువారం ఆందోళన చేపట్టారు. అక్రమార్కులు ప్రభుత్వ పనుల పేరిట అధికారుల నుంచి మూడు రోజులకు అనుమతులు పొందుతూ పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మొరం అక్రమ రవాణా చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన గ్రామస్తులు బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఏడు మొరం టిప్పర్లను అడ్డుకొన్నారు. గురువారం ఉదయం ఘటనా స్థలంలోనే టెంట్ వేసుకొని ఆందోళన చేపట్టగా.. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఈఈ బలరాం, స్థానిక ఎస్సై సాయన్న, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకున్నారు. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. దీంతో ఇరిగేషన్ ఈఈ బలరాం అక్రమంగా మొరం తరలిస్తున్న ఏడు టిప్పర్లను సీజ్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యోగేశ్, నాయకులు రాఘువేంధర్, సుభాష్, రఘు, బోయి కుల సంఘం సభ్యులు గంగాధర్, అనిల్, భూమన్న, సాయిలు, పోశెట్టి గ్రామస్తులు పాల్గొన్నారు.

**జరిమానా విధిస్తాం..: ఇరిగేషన్ ఈఈ బలరాం**

అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేశామని, జరిమానా విధిస్తామని ఇరిగేషన్ ఈఈ బలరాం తెలిపారు. నీలా ఖజానా కుంటలో మూడు ఫీట్ల మొరం తవ్వకాలకు అనుమతులు ఇచ్చామని, కాంట్రాక్టర్ ఏడు ఫీట్ల వరకు తవ్వకాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం నీలా శివారులో మొరం తవ్వకాలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్‌పై చర్యలతోపాటు సీజ్ చేసిన టిప్పర్లకు జరిమానా విధించాలని మైన్స్ ఏడీకి లేఖ రాసినట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ Telangana Today
PRESENT




లక్షల మందిని చేరుకునే సలక్షణ వేదిక

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నిజామాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లోని అన్ని ప్రముఖ సంస్థల ప్రాపర్టీలు, హైదరాబాద్‌లోని ప్రఖ్యాత రియాల్టీ ప్రాపర్టీలు ఒకే వేదికపైన మరియు తక్షణ రుణ సదుపాయం కొరకు ప్రముఖ జాతీయ బ్యాంకులు కూడా అదే వేదికపై అందుబాటులో ఉంటాయి.

08 - 09, మార్చి 2025
వేదిక: వేణు మాల్ (హోటల్ నిఖిల్ సాయి)
దేవి థియేటర్ క్రాస్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, నిజామాబాద్

Digital Sponcer: S TV
TV Sponcer: T NEWS

Main Sponsor: VASAVI GROUP – You dream. We deliver.
Associate Sponsors: SVC, MAKUTA – CROWN OF EXCELLENCE
In Association With: SRI ASHOKA BUILDERS & DEVELOPERS, AISHWARYAM HOMES, ROYAL OAK NIZAMABAD, APD DEVELOPERS, BALAJI DIVINE, SBI, Sri Govinda Sai Builders & Developers, SHRI SLN PROPERTIES PVT LTD, ANKURAM, MYRA SUPERIOR LIVING, KAPIL PROPERTIES, ADURI GROUP, BHOOMI SPACE, TMR GROUP Think PLOTS. Think TMR, NORTH CREST, SUNYUGA INFRA PVT. LTD., AKSHAYA ENTERPRISES

Booking Enquiry: Nizamabad - 9182777399, 9182777590